www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 98 | హైదరాబాద్ | గురువారం | 26-06-2025 | పేజీలు: 04 | వెల 2/-

## యూరియాను త్వరగా తెప్పించండి
## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్ జూన్ 26(సిద్దిపేట పవర్):**

రాష్ట్రానికి నెలవారి కేటాయించిన ఎరువుల కంటే కేంద్రం తక్కువగా పంపిణీ చేసిందని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే నెలల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, వెంటనే యూరియాను తెప్పించేలా చొరవ చూపాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక నెలకు ముందుగానే సరిపడా యూరియా నిల్వలను రాష్ట్రంలో అందుబాటులో ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంలోకేంద్రం నుండి సహకారం లభించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్ర రసాయన, ఫెర్టిలైజర్ మినిస్టర్ జేపీ నడ్డాకు చాలా వరకు లేఖలు రాసినట్లు తెలిపారు.

జూన్ నెలకు సంబంధించి రాష్ట్రానికి 1.71 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించగా, కేవలం 67 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్, మే నెలలకు సంబంధించి కేటాయించిన దాని కంటే 1.21 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం తక్కువగా సప్లై చేసిందని..



మొత్తంగా 3 నెలలకు గాను 2.25 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రం నుండి రావాల్సి ఉందని మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణకు శని, శాపం రేవంత్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్‌వి పచ్చి అబద్ధాలు.. ప్రగల్భాలు

మరోసారి సంకుచిత బుద్ధిని చాటుకున్న సీఎం

కేసీఆర్‌పై దూషణలకు దిగడం అత్యంత దుర్మార్గం

తెలంగాణను తెచ్చిన నేతను ఉరితీయాలంటవా?

రేవంత్‌రెడ్డీ.. నీది నోరా? మోరా? : హరీశ్ ధ్వజం



2

## యువ వికాసం డబ్బులు ఇప్పట్లో లేనట్టే..

స్థానిక ఎన్నికల్లో గెలిస్తే చూద్దామంటున్న సర్కారు!

అనర్హులను ఎంపిక చేస్తున్నారనే ఆరోపణలు

ముందుకెళ్తే నష్టమని సర్కారు యోచన

పంచాయతీ పోరు తర్వాతే ఇవ్వాలని నిర్ణయం

అదీ గ్రామసభల్లోనే ఎంపిక..

సిబిల్ స్కోర్‌కే బ్యాంకర్ల ప్రాధాన్యం

తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం



5

## సొంతింటి కలలు కనే వారే టార్గెట్.. రియల్ ఎస్టేట్‌లో కొత్త తరహా మోసాలు..

రియల్ ఎస్టేట్ రంగంలో మోసాలు అన్నీ ఇన్నీ కావు

అమాయకులు దొరికితే అంతే సంగతులు

కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్న రియల్టర్లు

బైబ్యాక్ పాలసీని అడ్డం పెట్టుకుని రూ. 200 కోట్ల మోసం

డబ్బు వసూలు చేసి బోర్డు తిప్పేసిన AV ఇన్‌ఫ్రా సంస్థ



5

## ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి..

విద్యాశాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు



2

## తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకే రాష్ట్రపతికి బీసీ బిల్ పంపారు..

- తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకే రాష్ట్రపతికి బీసీ బిల్ పంపారు
- 9th షెడ్యూల్ లో చేర్చకుండా రిజర్వేషన్లు అమలు కాదని స్పష్టం



2

## భర్త కోసం యమధర్మరాజుతో కూడా కొట్లాడిన భార్యలను చూశా..

- భర్త కోసం యమధర్మరాజుతో కూడా కొట్లాడిన భార్యలను చూశా
- ఒకప్పుడు ఫ్యాక్షన్ మర్డర్స్ జరిగేవి. ఇప్పుడు లవ్ మర్డర్స్



2

## కేసీఆర్ దమ్మెంటో ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు మావోయిస్టులతో చర్చలకు వస్తలేదు..

ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు రావాలని రేవంత్ కు కవిత సవాల్

మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ

గోదావరి జలాలను చంద్రబాబుకు రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ




2

## ఎమర్జెన్సీ చీకటి ఘట్టం, ఏ భారతీయుడూ మర్చిపోడు

ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు

ఈ రోజును 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ

నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ



2

## కేసీఆర్ దమ్మేంటో ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీకి తెలుసు

- ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు రావాలని రేవంత్ కు కవిత సవాల్
- మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ
- గోదావరి జలాలను చంద్రబాబుకు రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ

హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరు, మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ఇదే సమయంలో, పెన్షన్ల పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి ఆమె శ్రీకారం చుట్టారు.

గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత స్పందిస్తూ... "యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలైన కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు.

చంద్రబాబును రేవంత్ పిలిచి హైదరాబాద్ బిర్యానీ తినిపించి, గోదావరి నీళ్లను కానుకగా ఇచ్చారని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్ధాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు.

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ సంతకంతో కూడిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారని కవిత గుర్తు చేశారు. సోనియా గాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ల మొత్తాన్ని పెంచేలా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వేలాది పోస్టుకార్డులను సోనియా గాంధీకి పంపుతున్నామని తెలిపారు.

"కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీని విస్మరించారు. వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకుండా మోసం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది?" అని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ హామీలన్నింటినీ తక్షణమే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని కవిత " పేర్కొన్నారు.




# తెలంగాణకు శని, శాపం రేవంత్ రెడ్డి

- ముఖ్యమంత్రి రేవంత్‌వి పచ్చి అబద్ధాలు.. ప్రగల్భాలు
- మరోసారి సంకుచిత బుద్ధిని చాటుకున్న సీఎం
- కేసీఆర్‌పై దూషణలకు దిగడం అత్యంత దుర్మార్గం
- తెలంగాణను తెచ్చిన నేతను ఉరితీయాలంటవా?
- రేవంత్‌రెడ్డీ .. నీది నోరా? మోరా? : హరీశ్ ధ్వజం

హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):

రైతు నేస్తం సంబురాల పేరిట సచివాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి సంకుచితబుద్ధిని చాటుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. సహనం కోల్పోయి కేసీఆర్‌పై దూషణలకు దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి రైతుల ఖాతాల్లో రూ.80 వేల కోట్ల రైతుబంధు జమ చేసిన నాయకుడిని ఉరి తీయాలని మాట్లాడటం రేవంత్ కుసంస్కారానికి నిదర్శనమని నిప్పులు చెరిగారు. అధికారిక కార్యక్రమమనే సోయిని కూడా మరిచి కేసీఆర్‌పై సంస్కారహీనంగా మాట్లాడి రేవంత్ మరోసారి చిల్లర బుద్ధిని చాటుకున్నారని మంగళవారం ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణకు శనిలా..శాపంలా మారిన రేవంత్‌రెడ్డి ఉల్టా చోర్ కొత్వాల్‌కో డాంటే అనే చందంగా నోటికొచ్చిన అబద్ధాలు.

ఇష్టారీతిన ప్రగల్భాలు పలికారని ధ్వజమెత్తారు. పదేండ్ల అద్భుతమైన కేసీఆర్ పాలనను తక్కువ చేసి చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. అడ్డమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్.. వాటిని నెరవేర్చడం చేతగాక, ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత తట్టుకోలేక నిత్యం బూతులతో నెట్టుకు రావాలని చూస్తున్నాడని, కానీ ఇది కుదరదని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపుపై భరోసా లేకనే విధిలేని పరిస్థితుల్లో రైతు భరోసా వేసి తానే చాంపియన్ అనే భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. రేవంత్‌ను రైతులు నమ్మే పరిస్థితి లేదని స్పష్టంచేశారు.

**నాడు సుభిక్షం..నేడు సంక్షోభం..**

బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ముందుచూపుతో అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, 24 గంటల నిరంతర కరెంట్, పంటల కొనుగోలుతో నాడు రైతాంగం సుభిక్షంగా ఉండేదని హరీశ్ గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ గద్దెనెక్కిన తర్వాత అవగాహనలేమి, బాధ్యతారాహిత్యంతో తీసుకున్న చర్యల ఫలితంగా సాగు సంక్షోభంలో చిక్కుకున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో తెచ్చిన పథకాలు అందకపోవడంతో పంట పొలాలు, వడ్ల కుప్పలపైనే రైతులు ప్రాణాలు విడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వమైతే, కాంగ్రెస్‌ది రైతు సంక్షోభ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. 'స్థానిక ఎన్నికల ముందు మీరు చేస్తున్న ఓట్ల జిమ్మిక్కులను రైతులేవరూ నమ్మబోరు.. ఇప్పటికైనా మాటలు కట్టిపెట్టి ఎన్నికల హామీలపై దృష్టిపెట్టండి' అని డిమాండ్ చేశారు.

**నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు**

దేశంలోనే తొలిసారిగా రైతులకు పెట్టుబడి సాయం అందించాలని ఆలోచించి రైతుబంధును తెచ్చి రూ.80 వేల కోట్లను అన్నదాతల ఖాతాల్లో జమ చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని హరీశ్ గుర్తుచేశారు. సాగును పండుగలా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి ఉన్మాదంతో ఉరి తీయాలని మాట్లాడటం బాధాకరమని వాపోయారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ సమాజం, చరిత్ర క్షమించబోదని హెచ్చరించారు. లక్ష కోట్ల ఖర్చే లేని కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని రేవంత్ చెప్పడం విని ప్రపంచమే నివ్వెరపోతున్నదని పేర్కొన్నారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఎడారిలా మారితే ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం నంబర్‌వన్‌గా ఎలా నిలిచిందని ప్రశ్నించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేసి 44 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను నిర్మించి నాలుగు వేల కోట్లతో ఆరున్నర ఎకరాలకు నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్ సర్కారుకే దక్కిందని తెలిపారు.



'రేవంత్‌రెడ్డీ.. ఈ విషయం నీకు తెలియకుంటే ఇరిగేషన్ శాఖలోని అధికారులను అడిగి తెలుసుకో' అని దెప్పిపొడిచారు. సీఎం స్థానంలో ఉండి, సభా నాయకుడిగా వ్యవహరిస్తూ అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం.. అసెంబ్లీ వ్యవహారాల గురించి ఆయనకు తెలియకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. 'నదిపై ప్రాజెక్టులు నిర్మించనందుకే 299 టీఎంసీలకు తాత్కాలిక ఒప్పందం చేసుకున్నామని ఎన్నిసార్లు చెప్పినా మీకు ఒంట బట్టకపోవడం..పని గట్టుకొని బురద జల్లడం మానుకోకపోవడం..అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం' అని ఖండించారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయించని దద్దమ్మ రేవంత్‌రెడ్డి అని మండిపడ్డారు. ఇంతటితో ఆగకుండా ఇప్పుడు అన్నారం, సుందిళ్ల కూడా కూలిపోయాయని తప్పుడు ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగిపడవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

**ఏం ఉద్ధరించారని సంబురాలు?**

స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసమే రైతుభరోసా పేరిట రేవంత్ సర్కారు డ్రామాలు ఆడుతున్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నాడు నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు పడితే నేడు ఓట్లకు ఓట్లకు మధ్య రైతుభరోసా పడుతున్నదని మంగళవారం ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు. 'రైతులకు ఏం చేశావని సంబురాలు చేసుకుంటున్నవ్ రేవంత్‌రెడ్డీ? రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? కౌలు రైతులకు రైతుభరోసా ఇవ్వనందుకా? రైతు కూలీలందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వనందుకా? అన్ని పంటలకు బోనస్ అని చెప్పి సన్నాలకే పరిమితం చేసినందుకా?

రూ. 1200 కోట్ల బోనస్ నగదు చెల్లించనందుకా? ప్రీమియం కట్టకుండా రైతుబీమాను ప్రశ్నార్థకం చేసినందుకా? పంటల బీమా హామీని అటకెక్కించినందుకా? అన్నం పెట్టే అన్నదాతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేసినందుకా? లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేయించినందుకా? ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, చెక్ డ్యాం కట్టకుండా ఎకరాకు కూడా నీళ్లివ్వనందుకా? ధాన్యం కొనుగొళ్లు చేయకుండా అన్నదాతను ఇబ్బందిపెట్టినందుకా? జనుము, జీలుగ విత్తనాల ధరలు పెంచి సకాలంలో అందించనందుకా? వరంగల్ డిక్లరేషన్‌ను పక్కన పెట్టినందుకా? మీ దుర్మార్గపు పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నందుకా?' అంటూ ప్రశ్నాస్త్రాలు సంధించారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకే రాష్ట్రపతికి బీసీ బిల్ పంపారు..

- తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకే రాష్ట్రపతికి బీసీ బిల్ పంపారు
- 9th షెడ్యూల్ లో చేర్చకుండా రిజర్వేషన్లు అమలు కాదని స్పష్టం

హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):



తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకే రాష్ట్రపతికి బీసీ బిల్ పంపారని బిజెపి ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ రేవంత్ సర్కార్ పై మండిపడ్డారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలి అంటే.. ఆ బిల్ ను 9 వ షెడ్యూల్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. కానీ రాష్ట్రపతి కి పంపారు.. రాష్ట్రపతి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో మాకు తెలియదు. తమిళనాడు రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో కేసు ఉంది. బిల్ ను కేంద్రాన్ని కాదని, రాష్ట్రపతికి ఎందుకు పంపించారని ప్రశ్నించారు. 9th షెడ్యూల్ లో లేకుండా బిల్ ఎలా అవుతుంది.. 9th షెడ్యూల్ లో చేర్చకుండా రిజర్వేషన్లు అమలు కాదని స్పష్టం చేశారు.

90 శాతం ముస్లింలను బీసీల్లో కలపడం రోల్ మోడల్ అవుతుందా..హైదరాబాద్ లో 50 కార్పొరేషన్లు, స్థానిక సంస్థల పటిష్టత కోసం రాజీవ్ గాంధీ చొరవ తీసుకున్నారని కాంగ్రెస్ చెప్తోంది. తెలంగాణలో 18 నెలలు అయినా.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదు. హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక తీర్పు ఇచ్చింది. గొంతు చించుకుని మాట్లాడుతున్న రాహుల్ గాంధీ ఎందుకు తెలంగాణ లోని అంశాలపై మాట్లాడారని ప్రశ్నించారు. గ్రామాల్లో జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన బిల్లులు కూడా చెల్లించలేదు. కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని తెలిపారు.

సమయానికి ఎన్నికల నిర్వహణ జరగకపోవడం వల్ల ఎన్నో కోట్ల నష్టం వాటిల్లింది.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం అని హామీ ఇచ్చారు సీఎం రేవంత్.. అమలు చేయలేక ఇతరులపై నెపం నెడుతున్నారు.. చట్టసభల్లో బిల్ ఆమోదించాం.. రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్ పంపించాం అంటే కుదరదు.. చట్టపరంగా చెల్లుబాటు కాకపోతే, పార్టీ పరంగా రిజర్వేషన్లు అంటూ మోసం చేస్తున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే, హైకోర్టు తీర్పును అమలు చెయ్యాలని కోరారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయింది.. మోదీ ప్రభుత్వం ఈ చీకటి రోజును సంవిధాన్ హత్యా దివస్ గా నిర్వహిస్తోంది.. నేటి తరానికి అనాటి వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఎన్నో ఆంక్షలు పెట్టి అధికారాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ వ్యవహరించారు.. రాహుల్ రాజ్యాంగం పట్టుకుని ప్రచారం చేస్తున్నాడు.. అసలు రాహుల్ కుటుంబ సభ్యులే, రాజ్యాంగాన్ని కూని చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ పై లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నాది కూడా జరిగి ఉండొచ్చు.. నేను పార్టీ అధ్యక్షుడిగా ఉన్నపుడు జరగొచ్చు.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ కి ఇవ్వాలి.. కేంద్ర రంగ సంస్థల భూములు రాష్ట్రానికి ఇస్తే, అమ్ముకోవడానికా.. ముందు రాష్ట్ర ప్రభుత్వ భూములను కాపాడండి అని కోరారు. బిజెపి అధ్యక్ష ఎంపిక పై లక్ష్మణ్ మాట్లాడుతూ.. కొత్త వాళ్ళు,పాత వాళ్ళు అంటూ ఏమి లేదు.. జూలై నెల రెండో వారంలో రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు నియమితులవుతారు. రాష్ట్ర అధ్యక్షుడి తర్వాత, జాతీయ అధ్యక్షుడి ప్రకటన ఉంటుందని తెలిపారు.

## ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి..

- విద్యా శాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు

హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):



తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని... సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు.

## ఎమర్జెన్సీ చీకటి ఘట్టం, ఏ భారతీయుడూ మర్చిపోడు

- ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు
- ఈ రోజును 'సంవిధాన్ హత్యా దివస్'గా జరుపుకుంటున్నామన్న మోదీ
- నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని విమర్శ

న్యూఢిల్లీ జూన్ 25(సిద్దిపేట పవర్):



భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, ఆ రోజులను ఏ భారతీయుడూ మరిచిపోలేరని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ రోజును దేశ ప్రజలతో పాటు తాము కూడా 'సంవిధాన్ హత్యా దివస్'గా పరిగణిస్తున్నామని తెలిపారు.

ఎమర్జెన్సీ కాలంలో నాటి పాలకులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను పూర్తిగా పక్కనపెట్టారని ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో ప్రాథమిక హక్కులను కాలరాశారని, పత్రికా స్వేచ్ఛను దారుణంగా అణచివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు, చివరికి సామాన్య పౌరులను కూడా అన్యాయంగా జైళ్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్నే అరెస్టు చేసినట్లుగా అనిపించిందని మోదీ వ్యాఖ్యానించారు.

ఎమర్జెన్సీ నాటి భయానక పరిస్థితులను ఏ భారతీయుడూ అంత తేలికగా మరచిపోలేరని ప్రధాని పునరుద్ఘాటించారు. ఆ దుర్మార్గమైన పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తుచేశారు. వారి అలుపెరగని పోరాటం వల్లే చివరికి ఎమర్జెన్సీని ఎత్తివేయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను మరింత బలోపేతం చేస్తామని, వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మోదీ తెలిపారు. పేదలు, అణగారిన వర్గాల ప్రజల కలలను సాకారం చేయడమే తమ ధ్యేయమని అన్నారు.

ఈ సందర్భంగా, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో తాను ఒక పుస్తకాన్ని తీసుకురాబోతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌గా తన ప్రస్థానం, ఎమర్జెన్సీ రోజుల్లో నెలకొన్న క్లిష్ట పరిస్థితులు, తన అనుభవాలను ఆ పుస్తకంలో వివరంగా పొందుపరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పుస్తకం ద్వారా నాటి చీకటి రోజులకు సంబంధించిన అనేక తెలియని విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

## భర్త కోసం యమధర్మరాజుతో కూడా కొట్లాడిన భార్యలను చూశా..

- భర్త కోసం యమధర్మరాజుతో కూడా కొట్లాడిన భార్యలను చూశా
- ఒకప్పుడు ఫ్యాక్షన్ మర్డర్స్ జరిగేవి.



ఇప్పుడు లవ్ మర్డర్స్ ప్రస్తుత రోజుల్లో సమాజంలో జరుగుతున్న దారుణాల పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. హనుమంత రావు మాట్లాడుతూ.. సమాజంలో భర్తలను భార్య.. తల్లినీ.. బిడ్డ చంపడం చూస్తుంటే బాధ ఐతుందన్నారు. ఒకపుడు ఫ్యాక్షన్ మర్డర్స్ జరిగేవి. ఇప్పుడు లవ్ మర్డర్స్ జరుగుతున్నాయని తెలిపారు. అబ్బాయి, కానీ అమ్మాయి కానీ మీకు నచ్చకపోతే పెళ్లి చేసుకోకండి.. మీకు నచ్చిన వారినే చేసుకోండని సూచించారు. సమాజం ఎక్కడికి పోతుంది..? యమధర్మ రాజుతో కూడా భర్త కోసం కొట్లాడిన భార్యలను చూశానని అన్నారు. కానీ ఇప్పుడు జరుగుతున్న హత్యలు చూస్తుంటే మానవ సంబంధాలకు ఏమైతుంది అని అనిపిస్తుందన్నారు. పాత రోజులే బాగున్నె అనిపిస్తుంది.

సోషల్ మీడియాలో ఇలాంటి ఘటనలు ఎక్కువ ప్రచారం చేస్తున్నారు. దీన్ని హీరోయిజం అనుకుంటున్నారని వాపోయారు. సాఫ్ట్‌వేర్లు కో లివింగ్ పేరిట అడ్డదార్లు తొక్కుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు దీనిపై ఆలోచన చేయాలి.. ఇలాంటి వాటిని అరికట్టాలని కోరారు. అమ్మాయి.. అబ్బాయి ఒకే రూమ్ లో ఉండే విధానం బాగాలేదు. ప్రభుత్వం ఆలోచన చేయాలి.. లేదంటే ఇలాంటి హత్యలు జరుగుతూనే ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్.. షీ టీం తో చర్చలు జరపాలని కోరారు. సమాజంలో ఉన్న విద్యావేత్తలు..డాక్టర్ లు.. ఆలోచన చేసి దారుణాలను అరికట్టడానికి తమవంతు కృషి చేయాలని కోరారు.

గద్వాలలో ఐశ్వర్య అనే యువతి తేజేశ్వర్ ను పెళ్లి చేసుకుని ప్రియుడి సాయంతో భర్తను కాటికి పంపిన విషయం తెలిసిందే. పెళ్లైన నెల రోజులకే దారుణానికి ఒడికట్టింది. అంతకు ముందు ఇండోర్ కు చెందిన రాజా రఘువంశీని ఇష్టం లేని పెళ్లి చేసుకున్న సోనమ్ హనీమూన్ కోసమని మేఘాలయకు తీసుకెళ్లి ప్రియుడితో కలిసి కిరాయి హంతకులతో చంపేసింది. ఇక నిన్న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పదో తరగతి బాలిక తన ప్రియుడితో ప్రేమ పెళ్లికి ఒప్పుకోవడం లేదని తల్లిపై కక్షగట్టి ప్రియుడి సాయంతో దారుణంగా హతమార్చింది. రోజుల వ్యవధిలోనే వరుస ఘోరాలు జరుగుతుండడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## స్కూటీని ఢీకొట్టిన కారు.. ఇద్దరు మహిళలు మృతి

మొయినాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):స్కూటీని ఢీకొట్టిన బ్రీజా కార్ ఇద్దరు మహిళలు మృతి ఒకరి పరిస్థితి. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మొయినాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ హిమాయత్ నగర్ లో నివాసముంటున్న అశ్విని, లక్ష్మి బుధవారం రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న మీసేవ కేంద్రానికి వెళుతున్న క్రమంలో చిలుకూరు గ్రామంలో యూకో బ్యాంక్ సమీపంలో మేడిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సుశీల స్కూటీ లిఫ్ట్ అడగగా ఆమెను స్కూటీపై ఎక్కించుకున్నారు. ముగ్గురు కలిసి రెడ్డిపల్లి గ్రామం వైపు వెళ్తుండగా రెడ్డిపల్లి గ్రామ సమీపంలో మల్లికార్జున హార్డ్వేర్ షాప్ ముందు ఎదురుగా బ్రీజా కార్ టిఎస్ 07ఎఫ్ జెడ్ 2997 గల కారు డ్రైవర్ అతివేగంతో వచ్చి స్కూటీని బలంగా ఢీ కొట్టాడు. దీంతో స్కూటీపై వెళుతున్న ముగ్గురు మహిళలు గాల్లోకి ఎగిరి కింద పడి తీవ్ర బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆలివ్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అశ్విని (37) మేడిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సుశీల (60) మరణించారు. లక్ష్మి (38) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆమె పరిస్థితి కూడా



సీరియస్ గానే ఉందని పోలీసులు తెలిపారు.ఇట్టి విషయంపై భర్త నందకిషోర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు తెలిపారు.

# ఇరిగేషన్ అధికారులు వందల కోట్లతో పట్టుబడుతున్నారు...

- రైతులకు మాత్రం నీళ్లు ఇవ్వడం లేదు
- ఎంపీ రఘునందన్ రావు...

ఇరిగేషన్ అధికారులు వందల కోట్లతో పట్టుబడుతున్నారు, ఏసి కార్యాలయాల్లో కూర్చుని రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని అధికారులపై ఎంపీ రఘునందన్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నకోడూరు మండలం రంగనాయక సాగర్ వద్ద మల్లన్న సాగర్ 12వ ప్యాకేజ్ పనులపై ఇరిగేషన్ అధికారులు, మెగా కంపెనీ ప్రతి నిధులతో ఎంపీ రఘు నందన్ రావు బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 18 నెలల అయినా అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎందుకు సమీక్ష సమావేశం నిర్వహించలేదని, జీతాలు తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు. నెల రోజుల్లో సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గంలో మిగిలిపోయిన పనులను పూర్తి చేసి రైతులకు నీళ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. 2022లో పనులకు శంకుస్థాపన చేసి నేటి వరకు ఎందుకు సాగునీరు ఇవ్వలేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొగుట, మిడిదొడ్డి , దుబ్బాక మండలాల్లో రేపటి నుండి ఇరిగేషన్ అధికారులు పర్యటించాలని, కార్యాలయాలలో కూర్చుండడం కాదని, 12 గ్రామాలలో ఫీల్డ్ లో ఉండాలని ఆదేశించారు. దుబ్బాక నియోజకవర్గంలో రైతులు ప్రాజెక్ట్ తో నష్టపోవడం జరిగిందన్నారు. మెగా కంపెనీ తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.





## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి

**దుబ్బా సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 25 ప్రతినిధి**

దుబ్బాక మునిసిపల్ చెల్లాపూర్ వార్డు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు లోని తాజా మాజీ కౌన్సిలర్ గోనెపల్లీ దేవలక్ష్మి సంజీవరెడ్డి కృషి మంజూరైనా చెక్ ని నేడు అంబేద్కర్ కాలనీ లో బాధితులు మద్దికుంట నర్సింలు చెక్ అందజేసినా బి.ఆర్.యస్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి మరియు వార్డు అధ్యక్షులు దుబ్బాక రవి,గుండవెల్లి పోషయ్య, మద్దికుంట బాలకిషన్, దవ రవి,భారత్వరాజ్, ప్రకాష్, నరేష్, నిఖిల్. మరియు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ లో వంట మనుషులు వాచ్మెన్ పోస్టులకు దరఖాస్తు లకు ఆహ్వానం

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కు అనుబంధంగా పనిచేస్తున్న గర్ల్స్ హాస్టల్ లో అసిస్టెంట్ కుక్, వాచ్ ఉమెన్ స్కావెంజర్ పోస్టులకు ఆసక్తికర అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని మండల విద్యాధికారి ఎం. మాధవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వసతి గృహంలో అసిస్టెంట్ కుక్ కం హెల్పర్ పోస్ట్ లు రెండు, వాచ్ ఉమెన్ పోస్ట్ ఒకటి, స్కావెంజర్ పోస్టు మరొకటిఖాళీగా ఉన్నాయని ఆసక్తి గల అభ్యర్థులు మోడల్ స్కూల్ వసతిగృహంలోని కేర్ టేకర్ వినోదను 98 496 28463 నంబర్ కి సంప్రదించాలని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు శనివారం లోపు తమ వివరాలను లిఖిత పూర్వకంగా ఆమెకు సమర్పించాల్సి ఉంటుందని, వివరాల పరిశీలన తర్వాత కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు.

## పేదింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే.

- అర్హులందరికీ ప్రభుత్వం ఇండ్లు ఇస్తుంది.
- ప్రతిపక్షాలు ఈ విషయంపై రాద్ధాంతం చేయద్దు
- ఎర్రబోలు రాజారెడ్డి సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ



**సిద్ధిపేట పవర్:** ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలు అపోహలు వీడాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురద జల్లే కార్య క్రమాన్ని మానుకోవాలని ఎర్రబోలు రాజారెడ్డి హితవు పలికారు.ప్రతిపక్షాలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వం పై బురదజల్లే ప్రక్రియ చేస్తుందని, అర్హులైన అందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను విడతల వారీగా ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అనేది నిరంతర సాగే పథకం తప్పకుండా అర్హులందరికీ అర్హులైన వారందరికీ వస్తాయి ఇటీవల అందిస్తున్న సన్న బియ్యం చరిత్రలను నిలిచిపోయావు ఒక అద్భుతమైన ఘట్టం ఇది తెలంగాణ ప్రజలకు వరం అన్నారు..

**రైతుబాంధవుడు రేవంతన్న 9 రోజుల్లో 9000 కోట్లు**

రికార్డు స్థాయిలో రైతు భరోసా నిధులు జమ 70 లక్షల మంది రైతన్నలకు భరోసా రైతులు రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం అని అన్నారు...ఈ కార్యక్రమంలో సాయి ప్రతాప్, అజ్మత్, మోత్కురి శ్రీనివాస్ పాల్గొన్నారు..

## ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ కి రవికాంటి చంద్రశేఖర్ కి డాక్టరేట్

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** ఆర్యవైశ్య ముద్దు బిడ్డ, సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ ఆర్ బి పి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ , రావికంటి చంద్రశేఖర్ సామాజిక సేవలు గుర్తించి అమెరికన్ మెరిట్ కౌన్సిల్ వరల్డ్ ఛారిటీ వారి ఆధ్వర్యంలో డాక్టరేట్ ఇచ్చి గౌరవించిన సందర్భంగా రావికంటి చంద్రశేఖర్ కి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.




## నాట్లా రైతు బంధు కాదు ఓట్ల రైతు భరోసా

**బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** జగదేవపూర్ స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరిట ఆడుతున్న డ్రామాలు ఆపి, 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టుకున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దచారం కనకయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ రైతు పండగ సంబరాలు ఎందుకోసం రైతు భరోసా నాలుగు విడతలు ఎగ్గొట్టినందుకా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కంటే ఎక్కువ ఇస్తాం.. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి రూ.12 వేలకు కుదించి,అది కూడా ఇవ్వనందుకా? అని నిలదీశారు.

రూ.2 లక్షలు రుణమాఫీ అని చెప్పి అరకొర చేసి ఎగ్గొట్టినందుకా? ఏ కారణం చేత రైతు మరణించినా ఆ కుటుంబానికి ధీమాగా ఉండాలని రూ.5 లక్షల సాయం అందించే రైతుబీమా రాకుండా చేసినందుకా? ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు 550 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నందుకా? వానాకాలం పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్ బకాయిలు ఎగ్గొట్టినందుకా? యాసంగి పంటకు క్వింటాలుకు రూ.500 అసలు బోనస్ ఇవ్వనందుకా? కల్లాలకు వచ్చిన ధాన్యం నెలల తరబడి కొనకుండా కండ్ల ముందు అకాల వర్షాల పాలయ్యేలా చేసి కన్నీళ్లు పెట్టించినందుకా? కల్లాల్లో ధాన్యం ఉండగానే వాటిని కొనకుండా కొనుగోలు కేంద్రాలు ఎత్తేసినందుకా? ఏడాదిన్నర పాలనలో ఒక్క చెరువు నింపకుండా, ఒక్క చెక్ డ్యాం కట్టకుండా, కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వనందుకా పదేళ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసం నింపుకుని ఆత్మస్థైర్యంతో ఉన్న రైతులను కేవలం 18 నెలల పాలనతో నిండా ముంచి, వ్యవసాయం నడ్డి విరిచినందుకా? అని ప్రశ్నించారు.లగచర్ల రైతులను జైలుకు పంపినందుకా? పెద్ద ధన్వాడ రైతులకు బేడీలు వేసినందుకా? ఐదు దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ లాగా ఒక్క పథకం అయినా ప్రవేశపెట్టారా? కోటి 50 లక్షల ఎకరాలకు నాలుగు విడతల్లో ఎకరాకు రూ.30 వేల చొప్పున ఈ ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టింది. నాలుగు విడతలుగా ఎగ్గొట్టిన రైతు భరోసా స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్న భయంతో అయినా రైతు భరోసా వేస్తున్నారని సచ్చినోని పెళ్లికి వచ్చిందే కట్నం అని రైతులు సరిపెట్టుకుంటున్నారు. తప్ప సంబరాలు చేసుకోవడం లేదు. నాలుగు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండగ పేరుతో సంబరాలు చేయాలి అనడాన్ని తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే, మీరు ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇచ్చి మభ్య పెట్టాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో చేస్తున్న నీ జిమ్మిక్కుల ను రైతులు నమ్మరు. ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని అని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ రాజు,బి అర్ ఎస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు శ్రీను,మండల యూత్ విభాగం అద్యక్షులు బాలకృష్ణ,వార్డు సభ్యులు గణేష్,సోషల్ మీడియా అధ్యక్షులు భాస్కర్,యువ నాయకులు శ్రీకాంత్ తదితరులు అన్నారు.



## తిగుల్ ఎస్సీ హాస్టల్ వార్డెన్ నీ సస్పెండ్ చేయాలి

**యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ డిమాండ్**

**సిద్ధి పేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం :** జగదేవపూర్ మండలం తిగుల్ ఎస్సీ హాస్టల్ ను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు నాచారం శేఖర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిగుల్ హాస్టల్ లో కనీస మౌలిక వసతులు లేవని పేర్కొన్నారు.విద్యార్థుల మూత్ర శాలలో లెట్రిన్ నిండుకున్న శుభ్రంచేయించని వార్డెన్ స్నానాల గదులు కూడా అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం విద్యార్థుల కాస్మోటిక్ చార్జెస్ ఆరు నెలల నుండి విద్యార్థులకు ఇవ్వకుండ కాలయాపన చేశారు.వార్డెన్, విద్యార్థులు అడుగుతే అవి మర్చిపోండి డబ్బులు రావు ఈ సంవత్సరం నుండి ఇస్తాను అని విద్యార్థుల కి చెప్పడం సిగ్గుచేటన్నారు. విద్యార్థులకు నూతన మెనూ పెట్టడం లేదు అన్నారు. అల్పాహారం లో అన్నం సాంబార్ పెడుతున్నారు. స్నాక్స్ మెనూ ప్రకారం పెట్టడం లేదు అని వాపోయారు. హాస్టల్ వార్డెన్ డైలీ రావడం లేదని అన్నారు. వెంటనే జిల్లా అధికారులు తనిఖీ చేసి విధులు నిర్వతించని వార్డెన్ నీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు స్వామి చరణ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.





## అందమైన చేతిరాత విద్యార్థి భవితకు పూలబాట

**గజ్వెల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి**

**సిద్ది పేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:**

గజ్వేల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ అండ్ ఆర్ కాలని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎండీ. కరీముద్దీన్ అధ్యక్షతన ప్రముఖ చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ చే 6 నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు చేతిరాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ

ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని విద్యార్థి దశలో అందంగా చేతి రాత నేర్చుకోవడం కీలకమని,చేతిరాతకు తలరాతను మార్చే శక్తి ఉంటుందని పాఠశాల ప్రాంగణంలో కళా తోరణ వేదిక ఏర్పాటుకు కావలసిన దాదాపు 50 వేల ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. సభాధ్యక్షులు కరీముద్దీన్ మాట్లాడుతూ మనిషి హృదయ సౌందర్యానికి దర్పణం చేతిరాత అని నలుగురిలో మన ఉనికిని చాటుకోవడానికి మన ఆత్మ విశ్వాసాన్ని పెంచుకోవడానికి హస్తాక్షరి ఒక ఆయుధమని చదవడం ఎంత ముఖ్యమో తప్పులు లేకుండా రాయడం కూడా అంతే ముఖ్యమని రాతవల్ల మనసు శరీరం తేలిక పడతాయని తెలియజేశారు అదేవిధంగా చేతి రాత నిపుణులు ఎజాస్ అహ్మద్ మాట్లాడుతూ విద్య అనే నాణానికి చదవడం రాయడం బొమ్మ బొరుసు లాంటివని ఈ పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు చేతిరాత నేర్పించడం ఆనందాన్ని కలిగించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ కృష్ణ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి సుగుణాకర్ శ్రీధర్ రెడ్డి కనకరాజు ఏఎంసీ డైరెక్టర్ నరసింహారెడ్డి ప్రజా ప్రతినిధులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**కొమురవెల్లి, జూన్ 25 (సిద్దిపేట పవర్)**

కొమురవెల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అందజేశారు. పుట్ట లక్ష్మీ, రాములు, మహమ్మద్ రుబీనా బేగంలకు సుమారు రూ.లక్ష విలువైన చెక్కులను అందజేశారు. CMRF పేదలకు భరోసా అని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతునీ కుటుంబానికి జై భీమ్ యూత్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన ముక్కెర బాల్ నర్సయ్య వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. మానవత దృక్పథంతో ముందుకు వచ్చి బాధిత నిరుపేద మృతుని కుటుంబానికిజై భీమ్ యూత్ ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,మనోధైర్యాన్ని చెప్పి భాధితకుటుంబానికి 50 కిలోల బియ్యం 5 లీటర్ల మంచి నూనె మృతిని కుటుంబ సభ్యులకు సహాయం చేయటం జరిగింది. జై భీమ్ యూత్ అధ్యక్షులు ఆకారం మహేందర్ మాట్లాడుతూ గ్రామ నిరుపేద కుటుంబాలకు ఎల్లపుడూ అండగ ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారం ప్రశాంత్ ముక్కెర విక్రమ్ కేశపూరం పెద్దులు ఆకారం వంశీ ముక్కెర బాలకృష్ణ ముక్కెర శేఖర్ ఆకారం బాబు కోలిపాక భాస్కర్ ఆకారం మల్లేష్ ముక్కెర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




WWW.SIDDIPETPOWER.COM




# డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం









- **డ్రగ్స్ కేసులపై కఠినంగా వ్యవహరించాలి**
- **డి- ఎడిక్షన్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి**
- **యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు**
- **రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
- **డ్రగ్స్ రహిత తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.**

బుధవారం నెక్లెస్ రోడ్ లో గల జలవిహార్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో హైదరాబాద్, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీస్, వికలాంగులు వయోవృద్ధుల శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాల పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఉండాలని ఆయన హితువు పలికారు. తల్లిదండ్రులు పిల్లలు చెడు మార్గంలో వెళ్లకుండా నిరంతరం పిల్లల ఆలోచనలు విధానాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు నిశితంగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంపై కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ శాఖ లాండర్ ఆర్డర్ తో పాటు డ్రగ్స్ కేసులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు. సమాజ హితం కోసం డ్రగ్స్ నిర్మూలనకై ముందుకు రావాలని అలాగే డ్రగ్స్ వాడే వారి వివరాలను 1908 కి కాల్ చేయాలని అలాగే రాష్ట్రం నషా ముక్త్ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం డి ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో వీటి ద్వారా మాదకద్రవ్యాలు వాడే వారికి చికిత్స తో పాటు అవగాహన కల్పిస్తారని మంత్రి తెలిపారు. మాదకద్రవ్యాలను నివారించటంలో రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు కూడా వచ్చిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు అలాగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు నిర్దేశించిన విధంగా చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతలు కాపాడుట తో పాటు మాదకద్రవ్యాల పై కూడా ప్రత్యేక నిఘా పెంచి విక్రయించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. యువత చెడు వైపు వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు.

మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సూర్య తేజ నిర్మించిన షార్ట్ ఫిలిం ను యువతతో పాటు మంత్రులు ఉన్నతాధికారులు తిలకించి వాల్ పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. తదుపరి ర్యాలీని ప్రారంభించి యువత చేయి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, సిపి సివి ఆనంద్, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, వయోవృద్ధుల శాఖ సంచాలకులు శైలజ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, అదనపు సిపి సుధీర్ బాబు, ఏడి రాజేందర్, సినీ నటుడు నిఖిల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




















# ఆగస్టులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**నంగునూరు జూన్ 25 సిద్దిపేట పవర్**

నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో బుధవారం రోజు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ రైతుల పట్ల కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 300 కోట్లతో ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టిందన్నారు అధిక నిధులు వెచ్చించి ఆసియా ఖండంలోనే ఈ ఫ్యాక్టరీ అత్యున్నతమైనది నిర్మిస్తున్నారు అన్నారు రైతులకు ఎంతో మేలు చేసే ఈ ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు కాంగ్రెస్ వచ్చాక కొత్తగా ఎక్కడ ఆయిల్ ఫాం పంటలు సాగు చేయలేదని ఆరోపించారు నీటి కోసం కాలేశ్వరం నుండి రంగనాయక సాగర్ నీటి కేటాయింపు చేపట్టారని తెలిపారు 8 ఎకరాల రైతుకు లక్ష రూపాయల ఆదాయం వస్తుందన్నారు తెలిపారు వ్యవసాయ శాఖ హార్టికల్చర్ శాఖ ఆయిల్ ఫామ్ తోటలని ప్రోత్సహించాలన్నారు రైతులకు ట్రాన్స్పోర్ట్ డబ్బులు ఇవ్వట్లేదని టన్ను కు 370 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆయిల్ ఫామ్ కి ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు బిజెపి మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతుల ఉసురు పోసుకుంటుందని రైతులను చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు దీనివల్ల ఆయిల్ ఫామ్ రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు కార్పొరేటర్లకు న్యాయం చేయడానికి దిగుమతి సుంకం తగ్గించి రైతులకు అన్యాయం చేస్తుందన్నారు ప్రతి ఏడాది లక్ష కోట్ల ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామని సుంకాన్ని ఎద స్థానానికి తేవాలని డిమాండ్ చేశారు ఆగస్టు రెండో వారంలో మరో 40 రోజుల్లో కంపెనీ ప్రారంభమవుతుందని కంపెనీకి అవసరమైన నాలుగు మెగావాట్ల విద్యుత్తు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వెంటనే రిఫైనరీ ప్యాకింగ్ యూనిట్ కి టెండర్ పిలిచి పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పడడం వల్ల ఈ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఇది కేసీఆర్ ముందుచూపుతో ఏర్పాటు చేసిన కంపెనీ అని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాధా కిషన్ శర్మ మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు






# సిద్దిపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూన్ 25** సిద్దిపేట జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు మిద్దె రవి తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అలాగే సిద్దిపేట అర్బన్ మండలం బక్రీద్యాల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పాశం యాదగిరి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి బగాఢ సానుభూతిని తెలియజేశారు ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు



# గట్ల మల్యాల అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు ఆర్థిక సహాయాన్ని అందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట పవర్ నంగునూరు జూన్ 25**

నంగునూర్ మండలం గట్ల మల్యాల గ్రామం లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.. ఇటీవల గ్రామం లోని దళిత సంఘం నాయకులు, యువకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ను కలసి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం అందుకు మీ సహకారం కావాలని కోరారు.. విగ్రహ ఏర్పాటు కు అవసరమగు ఆర్థిక సహాయం అందిస్తా అని మాట ఇచ్చారు.. ఈ సందర్బంగా సిద్దిపేట క్యాంప్ కార్యాలయం లో బుధవారం రోజున గట్ల మల్యాల గ్రామ దళిత సంఘం ప్రతినిధులకు ఆర్థిక సహాయం అందజేశారు..




# బాధ్యత మరిచి 'భజన'!

**నాయకుల ప్రాపకం కోసం పాట్లు**




**కొడంగల్ జూన్ 25(సిద్దిపేట పవర్):**

ప్రభుత్వ ఉద్యోగి అంటే ప్రజలకు సేవలందించే అధికారి ప్రజాధనాన్నే జీతంగా తీసుకునే ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారి నిబంధనల ప్రకారం రాజకీయాలకు దూరంగా ప్రజల కోసం పని చేయడమే వారి ఎజెండా కానీ కోడంగల్ మండల తహసిల్దార్ గా ఉద్యోగం చేస్తూ ఓ పార్టీ జెండా మోస్తూ ఊడిగం చేస్తున్నారు. కండువా వేసుకున్న కార్యకర్తల కంటే ఎక్కువగా అధికారి పార్టీకి భజన చేస్తున్నారు. మండల తహసిల్దార్ ప్రజా సమస్యలను పక్కనపెట్టి నాయకుల పెళ్లిరోజు ఉంటే తహసిల్దార్ కార్యాలయంలోనే శాలువా కప్పి, స్వీట్ తినిపించడం ఇదెక్కడి ఘోరం అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఆర్ అంజి మదిగా అన్నారు.



## మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో సాగుతూ బంజారా ఆణిముత్యం నేనవత్ శ్రీహరి

**హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):** హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లో మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సభావాట్ రాములు నాయక్ నిజామాబాద్ జిల్లాకు చెందిన నేనవత్ శ్రీహరి నాయక్ ని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఇట్టి నియామక పత్రాన్ని రాములు నాయక్ బుధవారం రోజు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నందు శ్రీహరి నాయక్ కి ఇవ్వడం జరిగింది. స్నేహ శీలి కార్యదీక్ష పరులు మృదుస్వభావి అయినటువంటి బంజారా ముద్దుబిడ్డ శ్రీహరి నాయక్ గతంలో బంజారా జాతిలో మొట్టమొదటి కౌన్సిలర్, నిజామాబాద్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లాలో ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్గా, నూడ డైరెక్టర్ గా, బంజారా భవన్ నిర్మాణ సమితి చైర్మన్గా అంచలంచెలుగా ఎదుగుతూ జాతికి చేసిన కృషికి గాను నేటి రోజున వారికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చోటు కల్పించడం జరిగింది. దీనికి గాను రాష్ట్ర అధ్యక్షులు కు శ్రీహరి నాయక్ నిజామాబాద్ జిల్లా తరపున ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రామవత్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి పీర్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## జంట నగరాల బోనాల నిర్వహణకు 20 కోట్ల నిధులు మంజూరు

- తెలంగాణ బోనాలు, సాహితీ ప్రస్తావన కు ఎంతో ప్రాముఖ్యత ఉంది
- 20 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట పవర్ హైదరాబాద్ జూన్ 25:**

తెలంగాణ లో అత్యంత వైభవంగా హైదరాబాద్ జిల్లా జిహెచ్ఎంసి పరిధిలో గల దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం 2783 దేవాలయాల నిర్వహణకై వివిధ కార్యక్రమాలకు రూ. 20కోట్ల నిధులు జారీ చేయడం జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆషాడ మాసంలో ముందుగా నగరంలో గోల్గొండ బోనాలు జూన్ 20న, జూలై 1,2 తేదీలలో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జూలై 13,14 తేదీలలో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు, జూలై 20 న లాల్ దర్వాజా బోనాలు అలాగే జూలై 23 న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు అలాగే మిగిలిన దేవాలయాల కూడా బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణ సంప్రదాయానికి, నిర్దిష్ట విధి విధానాల చట్రానికి అతీతంగా ఉండే మాతృ దేవతారాధన, గ్రామీణ దేవతారాధన లోంచి పుట్టిన బోనాలు క్రమక్రమంగా సాంప్రదాయంగా ఏర్పడటం ఒక విశేషం అని ఈ పరిణామ క్రమంలో హైదరాబాద్ జంట నగరాల్లో శతాబ్ద కాలం నుంచి జరుగుతున్న ఈ బోనాల పండుగ మరెన్నో సామాజిక,నిర్మాణాత్మక పరిణామాలను కూడా చెప్పకనే చెబుతుందని అన్నారు. మొదట్లో పల్లెలకు, గ్రామాలకు సంబంధించిన ఉత్సవ విశేషంగా బోనాల పండుగ ఉండేదని ఇప్పుడు హైదరాబాద్ నగరం కి విస్తరించి మహానగరంగా ఎదిగిన తర్వాత కూడా అనాదికాలపు గ్రామీణ జీవన సంస్కృతికి ఇంత ఆదరణ, ఆచరణ ఉండటం భారతీయ జీవన విధానంలోని వైవిధ్యతకు, తెలంగాణ ప్రజల్లో ఉండే మట్టి మానవ సంబంధాల పరస్పర ప్రభావానికి అచ్చమైన ఉదాహరణలుగా బోనాలు చెప్పుకోవచ్చు అని మంత్రి తెలిపారు.స్త్రీలను శక్తి రూపాలుగా ఆరాధించే విధానం 12 వ దశాబ్ద కాలం నాటికే తెలంగాణ ప్రాంతంలో బోనాలు సాహితీ ప్రస్తావన వ్యాప్తిలో ఉందని మంత్రి తెలిపారు బోనాల సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలో గల జంట నగరాల దేవాలయాల్లో ఊరేగింపు దశ గతంలో స్వాగతం, శోభయాత్ర, తొట్టెల ఊరేగింపు, పోతురాజుల వీరంగాలు , ఎదుర్కోలు అలాగే బోనాల సమర్పణలో అమ్మవారి గుడి దగ్గరికి బోనాలు సమర్పించడం, ముక్కులు తీర్చుకోవడం బోనాలు పంచటం,జరుగుతుందని అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ, కళ్యాణ మహోత్సవం, బోనాలు ఎత్తే కార్యక్రమం, రంగం నిర్వహణ, అంబారి ఊరేగింపు కార్యక్రమం, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు తదితర కార్యక్రమాలకు నిధులు జారీ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

# యువ వికాసం డబ్బులు ఇప్పట్లో లేనట్టే.. స్థానిక ఎన్నికల్లో గెలిస్తే చూద్దామంటున్న సర్కారు!

- అనర్హులను ఎంపిక చేస్తున్నారనే ఆరోపణలు
- ముందుకెళ్తే నష్టమని సర్కారు యోచన
- పంచాయతీ పోరు తర్వాతే ఇవ్వాలని నిర్ణయం
- అదీ గ్రామసభల్లోనే ఎంపిక..
- సిబిల్ స్కోర్‌కే బ్యాంకర్ల ప్రాధాన్యం
- తలలు పట్టుకుంటున్న అధికార యంత్రాంగం

**హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):**



దరఖాస్తులు కొండంత.. యూనిట్లు గోరంత.. అందులోనూ కాంగ్రెస్ కార్యకర్తలకే ప్రాధాన్యం! వెరసి యువత నుంచి తీవ్ర వ్యతిరేకత.. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల ముందు ఎందుకీ గొడవ? అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పథకాన్ని తాత్కాలికంగా పక్కనబెట్టింది. లబ్ధిదారుల ఎంపికను ఎక్కడికక్కడ నిలిపేసింది. స్థానిక సంస్థల ఎన్నికల తరువాత, లబ్ధిదారులను గ్రామసభల్లోనే ఎంపిక చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. రాజీవ్ యువవికాసం పథకం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన 16,27,584 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం 4,93,234 యూనిట్లను మంజూరు చేసింది. తొలిదశలో రూ.50 వేలలోపు యూనిట్లతో మొదలుపెట్టి చివరగా రూ.4 లక్షల యూనిట్లను అందివ్వాలని భావించింది. వాస్తవానికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, బ్యాంకులు సిబిల్‌స్కోర్‌కే ప్రాధాన్యం ఇవ్వడం, స్థానిక నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇవ్వాలని పట్టుబట్టడంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిలిచిపోయింది.

**యువత వ్యతిరేకతతో వెనుకడుగు**

రాజీవ్ యువ వికాసం పథకం కింద యువతకు రుణాలను అందిస్తామని చెప్పిన ప్రభుత్వం.. గరిష్ఠంగా 60 ఏండ్ల వయసు వారికీ అవకాశం కల్పించింది. దీనిని యువత తీవ్రంగా వ్యతిరేకించింది. మరోవైపు, ప్రభుత్వం లబ్ధిదారుల ఎంపికకు అనేక షరతులు పెట్టింది. దీనికితోడు ఎమ్మెల్యేలు చెప్పినవారినే ఎంపిక చేస్తున్నారని, పైరవీలకు, కాంగ్రెస్ కార్యకర్తలకే పెద్దపీట వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో పూర్తి పారదర్శకంగా ఎంపిక చేసేందుకే ఈ పథకాన్ని వాయిదా వేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నది. రాజీవ్ యువ వికాసం కోసం 16,27,584 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 50 శాతానికిపైగా రూ.4లక్షల యూనిట్లకు సంబంధించినవే ఉన్నాయి. దళితబంధు, బీసీబంధు, ట్రైకార్ రుణాలకు గతంలోనే దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్న వారు మరో 10 లక్షల మందికిపైగా ఉంటారు. వారందరికీ రుణాలు ఇవ్వలేని పరిస్థితి. ఒకరికి ఇస్తే పది మంది తిరగబడతారనే భయం సర్కారుకూ పట్టుకున్నది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించిన తరువాతనే దీనిపై ముందుకుపోవాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్టు ఉన్నతాధికారులు, పార్టీ వర్గాలూ వెల్లడిస్తున్నాయి.

**గ్రామసభల్లో సరే.. ఎంపిక ఎలా?**

యువత నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల్లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. అయితే గ్రామసభల్లో ఎంపిక ప్రక్రియను ఎలాచేయాలో అర్థం కాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఎందుకంటే, ఈ పథకం కింద రూ.50 వేల యూనిట్ మినహా మిగిలిన యూనిట్లన్నీ బ్యాంకు లింకేజీ రుణలే. ప్రభుత్వ సబ్సిడీపోగా మిగతా మొత్తాన్ని బ్యాంకులే రుణంగా మంజూరు చేయాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల సిబిల్‌స్కోర్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు ఉన్న వారినే బ్యాంకులు ఎంపికచేస్తున్నాయి. కానీ, స్థానిక కాంగ్రెస్ నేతలు తాము చెప్పిన వారికే ఇవ్వాలని పట్టుబడుతున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముందుకు సాగని పరిస్థితి నెలకొన్నది. గ్రామసభల్లో ఎంపిక అంటే రాజకీయ జోక్యం మరీ ఎక్కువవుతుందని, అది ఇంకా కష్టమని అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

## సొంతింటి కలలు కనే వారే టార్గెట్.. రియల్ ఎస్టేట్‌లో కొత్త తరహా మోసాలు..

- రియల్ ఎస్టేట్ రంగంలో మోసాలు అన్నీ ఇన్నీ కావు
- అమాయకులు దొరికితే అంతే సంగతులు
- కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్న రియల్టర్లు
- బైబ్యాక్ పాలసీని అడ్డం పెట్టుకుని రూ. 200 కోట్ల మోసం
- డబ్బు వసూలు చేసి బోర్డు తిప్పేసిన AV ఇన్‌ఫ్రా సంస్థ

**హైదరాబాద్ జూన్ 25(సిద్దిపేట పవర్):**

సొంతిళ్లు కోసం కలలు కనే వారే వారి టార్గెట్. వారికి బ్రోచర్లలోనే వైకుంఠం చూపించడం.. అందిన కాడికి దండుకోవడం ఇలా అంతా ప్లాన్ ప్రకారమే జరుగుతుంది. హైదరాబాద్‌లో హంగూ ఆర్భాటాలతో ఏర్పాటు చేస్తున్న రియల్ ఎస్టేట్ సంస్థలు.. ఈ మధ్య కొత్త తరహా చీటింగ్‌కు తెరలేపాయి. ఆ తరహాలోనే 200 కోట్ల వరకు డబ్బు దోచుకుని ఏవీ ఇన్‌ఫ్రా అనే సంస్థ బోర్డు తిప్పేసింది. బాధితులు ఇప్పుడు లబోదిబోమంటున్నారు. ఇవి చాలవన్నట్లు కొంత మంది రియల్టర్లు కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారు. అందులో భాగంగా వచ్చిందే బైబ్యాక్ పాలసీ. ఇలాంటి బైబ్యాక్ పాలసీని అడ్డం పెట్టుకుని హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో వెలసిన AV ఇన్‌ఫ్రా జనం దగ్గర దాదాపు రూ. 200 కోట్ల వరకు వసూలు చేసి బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు..

ఇక్కడ ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి పేరు లక్ష్మీ విజయ్ కుమార్ గోగుల. ఇతను మాదాపూర్‌లో ఏవీ ఇన్‌ఫ్రాకాన్ ప్రయివేట్ లిమిటెడ్ పేరుతో రియల్ ఎస్టేట్ సంస్థ ఏర్పాటు చేశారు. ఇతను విజయవాడకు చెందిన ఓ రాజకీయ నేత కుమారుడు. నారాయణ్‌ఖేడ్, యాదగిరిగుట్ట, బుదేరా తదితర ప్రాంతాల్లో తమ వెంచర్లున్నాయంటూ నమ్మబలికాడు. వెంచర్లలోని ప్లాట్లను తామే డెవలప్ చేసి ఇస్తామంటూ మళ్లీ కొనుగోలు దారులతో అగ్రిమెంట్ చేయించుకున్నాడు. ఆ తర్వాత డెవలప్‌మెంట్ పేరుతో మరికొన్ని డబ్బులు తీసుకున్నారు. అటు డెవలప్‌మెంట్ చేసి ఇవ్వక.. తిరిగి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో తాము మోసపోయామని బాధితులు గుర్తించారు. దాదాపు రూ. 200 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు..

అంతే కాదు బాధితుల నుంచి తప్పించుకునేందుకు మాధాపూర్‌లోని కార్యాలయాన్ని కూడా మూసివేశాడు విజయ్. అలా ఎస్కేప్ అయిన విజయ్... ఒంగోలులోని సంతపేటలో తెలిసినవారి ఇంట్లో తలదాచుకున్నాడు. ఈ విషయం తెలిసిన పోలీసులు అతన్ని అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరిచి PT వారెంట్ మీద అతన్ని హైదరాబాద్‌కు తరలించారు.. విజయ్ కుమార్ గోగులపై ఒక్క మాదాపూర్‌లోనే 3 కేసులు నమోదయ్యాయి. మంచి ఆఫర్స్ అంటూ ప్రకటనలు చేయడంతో పలువురు బాధితులు బైబ్యాక్ పథకానికి ఆకర్షితులయ్యారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. కొన్ని నెలల తర్వాత.. తమ పెట్టుబడులను వెనక్కి ఇవ్వకపోవడంతో బాధితులు విజయ్‌పై ఒత్తిడి పెంచారు. చివరకు తాము మోసపోయినట్లు నిర్ధారణకు వచ్చిన బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విజయ్ తాను వసూలు చేసిన డబ్బులు మొత్తాన్ని కూడా ఆంధ్రప్రదేశ్‌లోని పలు సంస్థలలో పెట్టుబడులు పెట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనికి తోడు పెద్ద ఎత్తున లైఫ్ ఎంజాయ్ చేశారని అధికారులు వెల్లడించారు జల్సాల కోసం ప్రజల సొమ్ముని వాడుకున్నారని చెబుతున్నారు..

## భూవివాదంలో లంచం డిమాండ్.. అడ్డంగా బుక్కైన ఎస్సై

**నాగర్ కర్నూల్ జూన్ 25(సిద్దిపేట పవర్):** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పోలీస్ స్టేషన్ పై ఏసిబి అధికారులు దాడులు నిర్వహించారు.రూ. 10 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి కి రెండవ ఎస్ఐ రామచంద్ర జీ చిక్కాడు. గుండూరు గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య కు చెందిన భూవివాదం కేసు రాజీ కోసం రూ.20 వేలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఎసిబి ని ఆశ్రయించాడు. ప్లాన్ ప్రకారం బాధితుడు ఎస్సైకి డబ్బులు ఇస్తున్న క్రమంలో ఎసిబి కి దొరికాడు.



## యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాలు

- గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత
- డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం
- మత్తు చేస్తుంది జీవితాన్ని చిత్తు
- ముఖ్యంగా యువత ఆనందం కొరకు అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు

**సిద్దిపేట పవర్ చేర్యాల జూన్ 25**




చేర్యాల సిఐ శ్రీను సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం మర్రి ముచ్చాల ZPSS స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. డ్రగ్ సోల్జర్ డ్రగ్ నివారణలో మా వంతు పాత్ర వహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ* యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రజలకు యువకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించే వారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ సమత, ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, స్కూల్ హెడ్మాస్టర్ రవికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీ పడుతున్నాడు

- రైతుబంధు సృష్టికర్త కెసిఆర్ దేశానికి రైతుబంధును పరిచయం చేసింది కేసీఆర్పి
- సిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదాం అంటున్నాడు ఏక్కడికి రమ్మంటావో చెప్ప నేను సిద్ధం ..మాజీ మంత్రి హరీష్ రావు

**సిద్ది పేట పవర్ సిద్ది పేట జూన్ 25** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్టొల్ల ప్రశాంత్ బాటిల్ ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో టిఆర్ఎస్ లో చేరారు ప్రశాంత్ పార్టీలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు జిల్లా సీనియర్ నాయకుడు జయపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు విటల్ తో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు వచ్చారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందన్నారు మళ్లీ కెసిఆర్ రావాలి కావాలి అంటూ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు మల్ల పదివేల దాకా కాంగ్రెస్ పార్టీ విత్తనం కూడా పుట్ట కుంట చేసిండు రేవంత్ రెడ్డి అబద్ధాల్లో సీఎం రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ 18 నెలల్లో చేసింది ఏమీ లేదని కేసీఆర్ కిట్టు బంద్ బతుకమ్మ చీరలు గ్రామపంచాయతీలో డాక్టర్ల డీజిల్ డబ్బులు లేక ట్రాక్టర్లను నడపడం లేదని అన్నారు రేవంత్ రెడ్డి మాటలు ఎక్కువ చేతలు తక్కువ పోయిన వానకాలం రైతుబంధు ఎగ్గొట్టి పోయిన యాసంగి రైతుబంధు ఎగ్గొట్టి ఇప్పుడు రైతు సంబరాలు అంటూ చేసుకోవడం విడ్డూరమని అన్నారు ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి రైతులకు క్షమాపణ చెప్పాలి రేవంత్ రెడ్డి 15 వేల రైతుబంధు ఇస్తానని 12000 ఇచ్చినందుకు క్షమాపణ చెప్పాలి రైతుబంధు సృష్టికర్త కెసిఆర్ దేశానికి రైతుబంధును పరిచయం చేసింది కేసీఆర్ 11 సార్లు మొత్తం 8 వేల కోట్ల రూపాయలు రైతుబంధు కింద రైతులకు అందించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందనీ అన్నారు కెసిఆర్ ఉన్నప్పుడు ఏ రోజు ఎరువుల కొరత రాలేదు ఇప్పుడు మీ పాలన జనుము జీలుగు విత్తనాలు ధరలు పెంచి దొరకని పరిస్థితి చేసిన ప్రభుత్వం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు0 ఈటీవీలో కూర్చున్నామో చెప్పు ఎక్కడ మాట్లాడతామో చెప్పు నేను సిద్ధం నువ్వు వస్తావా పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మీరు వస్తారా నేను రెడీ అంటూ హరీష్ సవాల్ విసిరారు 0 అసెంబ్లీ పెట్ట చేతకాక పారిపోతున్నారు వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదు టిఆర్ఎస్ పార్టీ నిలదీస్తుందని భయంతో పారిపోతున్నారు 40 రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించండి దమ్ముంటే అంటూ సవాల్ విసిరారు కచ్చితంగా మళ్ళీ ఎన్నికల్లో గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమే కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటా మళ్ళీ సర్పంచ్ మండల జిల్లా పరిషత్తులు గెలవాలి అందరం కలిసి ఐక్యతతో ముందుకు పోదాం అని అన్నారు